

వేతనాలు ఇవ్వట్లేదని సమావేశం బహిష్కరణ

సీతానగరం : వేతనాలు ఇవ్వనందుకు నిరసనగా మండల సర్వసభ్య సమావేశం నుంచి ఎంపిటిసి బహిష్కరించారు. బుధవారం ఎంపిపి గుర్రాల జ్యోత్స్న అధ్యక్షతన మండల సమావేశం జరగాల్సి ఉంది. 26 నెలలుగా ఎంపీటీసీలకు గౌరవ వేతనం చెల్లించక పోవడంతో ఎంపిపి సమావేశాన్ని బహిష్కరించారు. దీనిపై ప్రజల నుంచి విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వైస్ ఎంపిపి సత్యం మదన్ మోహన్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా ప్రతినిధుల సమస్యలనే పట్టించుకోకపోతే, ప్రజల సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయన్నారు.



వాకౌట్ చేస్తున్న సభ్యులు

సమస్యలపై యుటిఎఫ్ రణభేరి

అడుగడుగునా ఉపాధ్యాయుల నీరాజనం

సమస్యలపై వినతుల అందజేత

ప్రజాశక్తి - రాజమహేంద్రరం ప్రతినిధి, విలేకర్లు

ఉపాధ్యాయ సమస్యలపై యుటిఎఫ్ రణభేరి మోగించింది. ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన రణభేరి జాతా తూర్పు గోదావరి జిల్లాల్లో ఉత్సాహంగా సాగింది. తుని వద్ద ప్రారంభమైన ఈ జాతా కాకినాడ, ఎఎస్ఆర్ జిల్లాల మీదుగా గోకవరం వద్ద తూర్పు గోదావరి జిల్లాలోకి ప్రవేశించింది. జిల్లా యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి.జయకర్, ఎ.షరీఫ్ ఆధ్వర్యంలో గోకవరం వద్ద ఉపాధ్యాయులు, ఉద్యోగులు జాతాకు ఘనంగా స్వాగతం పలికారు. గోకవరం ఎంఆర్సి భవనం వద్ద ఉభయ గోదావరి జిల్లాల టీచర్స్ ఎంఎల్‌సి గోపిమూర్తి జాతాను ప్రారంభించారు. ఈ జాతా కోరుకొండ, రాజానగరం, రాజమహేంద్రరం, రాజమహేంద్రవరం రూరల్, కడియం మండలాల మీదుగా సాగి మండపేట వద్ద కోనసీమ జిల్లాలోకి ప్రవేశించింది. రామచంద్రపురం, తాళ్లరేవు, యానాం, ముమిడివరం మీదుగా అమలాపురానికి చేరకుంది.

గోకవరం గుమ్మల దొడ్డి హైస్కూల్‌ల్లో ఉపాధ్యాయులను కలిసి జాతా సభ్యులు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కోరుకొండ గర్ల్స్ హైస్కూలు దోసకాయలపల్లి హైస్కూలు, నరేంద్రపురం హైస్కూల్లో పర్యటించి ఉపాధ్యాయులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు సమస్యలపై ఎంఎల్‌సి గోపిమూర్తికి వినతిపత్రాలు అందించారు. అనంతరం రాజానగరం హైస్కూలు, హౌసింగ్ బోర్డ్ కాలనీ మీదిగా లాలాచెరువు మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్లో ఉపాధ్యాయులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కామన్వెల్త్ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థిని చల్లా బత్తుల జూహిత గుణ తల్లిదండ్రులకు యుటిఎఫ్ నగరశాఖ సమకూర్చిన రూ.40 వేలను ఎంఎల్‌సి చేతుల మీదుగా అందించారు. అలాగే నెహ్రూ నగర్ హైస్కూలు, ధవళేశ్వరం గర్ల్స్ హైస్కూల్, వేమగిరి హైస్కూలు, కడియం హైస్కూల్లో పర్యటించి ఉపాధ్యాయులతో మాట్లాడారు.



జాతాకు స్వాగతం పలుకుతున్న యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు

ఈ సందర్భంగా పలు సెంటర్లలో ఉపాధ్యాయులను ఉద్దేశించి గోపిమూర్తి మాట్లాడారు. బోధనేతర పనులు ఎక్కువగా ఉండటం వల్ల నాణ్యమైన విద్య పేదపిల్లలకు అందట్లేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకొ వచ్చిన తరువాత ఉపాధ్యా యులపై మరింత భారం మోపిందన్నారు. అధికారం చేపట్టి 15 నెలలైనా ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలు నెరవేర్చ లేదన్నారు. సమస్యలు నేటికీ అపరిష్కృతంగానే ఉన్నాయన్నారు. పిఆర్‌సిని గాలికొదిలేసిందన్నారు. డిఎ బకాయిలు నేటికీ చెల్లించలేదన్నారు. సిపిఎస్ రద్దు చేయకుండా మోసం చేసిందన్నారు.

రణభేరి బహిరంగ సభను జయప్రదం చేయాలి

పాఠశాల విద్యారంగ సమస్యలపై ఈ నెల 25న విజయవాడలో నిర్వహించే యుటిఎఫ్ రణభేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని పిడిఎఫ్ ఎంఎల్‌సి బొర్రా గోపిమూర్తి పిలుపునిచ్చారు. బుధవారం రాజమండ్రి కోరుకొండ రోడ్డులో ఉన్న యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నరైనా ఏ ఒక్క సమస్యా పరిష్కారం కాలేదన్నారు. ఉపాధ్యాయులపై యాప్‌ల భారం పెరిగిందన్నారు. విద్యా శక్తి కార్యక్రమాలు, పరీక్షల మూల్యాంకనాలు, ఆన్‌లైన్‌లో అప్లోడ్, గ్రీన్ పాస్‌పోర్ట్ వంటి బోధనేతర కార్యక్రమాలో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారని చెప్పారు. తక్షణమే పిఆర్‌సి కమిటీని ప్రకటించాలన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు రావాల్సిన రూ.20 వేల కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న నాలుడు డిఎలను చెల్లించాలన్నారు. ఈనెల 18 నుంచి జరిగే శాసన మండలి సమావేశాల్లో ఈ సమస్యలు లేవనెత్తుతాని తెలిపారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.అరుణకుమారి మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే పిఆర్‌సి వేయాలన్నారు. మధ్యంతర భృతిని ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు జ్యోతిబసు, టి.చక్రవర్తి, వివిధ జిల్లాల కార్యదర్శులు చిలుకూరి శ్రీనివాసరావు, కె.కృష్ణ ఆయా మండలాల యుటిఎఫ్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



సమస్యలపై వినతులు స్వీకరిస్తూ...



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్‌సి గోపిమూర్తి



క్రీడాకారిణి తల్లిదండ్రులకు ఆర్థిక సాయం అందిస్తూ...



సమీక్షా సమావేశానికి హాజరైన అధికారులు

పుష్కర పనులపై దృష్టి పెట్టాలి

పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

గోదావరి పుష్కరాల పనులు, నగరాభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ అధికారులను ఆదేశించారు. బుధవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో ఆయన సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ కీర్తి చేకూరి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఎంఎల్ఎలు ఆదిరెడ్డి శ్రీనివాస్, బత్తుల బలరామకృష్ణ, ముప్పిడి వెంకటేశ్వరరావు, రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణచౌదరి తదితరులు పాల్గొన్నారు. ఆర్ఎంసి పరిధిలో చేపడునున్న, ప్రతిపాదించిన పుష్కర పనులు, ట్రాఫిక్ మళ్లింపు, రవాణా, ఘాట్ల అభివృద్ధి, తదితర అంశాలపై రూపొందించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ జరిగింది.

ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ 2027లో జరిగే గోదావరి పుష్కరాలకు సంబంధించిన పనులపై అధికారులు దృష్టి సారించాలన్నారు. అక్టోబర్ మొదటి వారంలో ముఖ్యమంత్రి సమక్షంలో గోదావరి పుష్కరాలు కోసం రూపొందించిన అంశాలు, నిధుల కేటాయింపుపై సమావేశం నిర్వహిస్తామన్నారు. ఆలోగా ప్రతి శాఖ ఆధ్వర్యంలో డిపిఆర్ సిద్ధం చేయాలని ఆదేశించారు. రహదారులు, డ్రెయినేజీ పనులను వేగంగా పూర్తి చేసి, పంచాయతీలకు వచ్చే ఆదాయాన్ని అదే పంచాయతీ అభివృద్ధి పనులకు ఖర్చు చేయాలని సూచించారు. 50.6 ఎంఎల్‌డి సివరేజీ ట్రీట్‌మెంట్ ప్లాంట్ పనులు ఇప్పటికే 60 శాతం పూర్తయ్యాయని, ఫిబ్రవరి నాటికి పూర్తవుతాయన్నారు. మరో 5ఎంఎల్‌డి టీట్‌మెంట్ ప్లాంట్ పనులు డిసెంబరులో పూర్తవుతాయన్నారు. అమృత్ 1.0లో రూ.82.16 కోట్ల పనులు చేపట్టి, రూ. 37 కోట్ల పనులు పూర్తి చేశారన్నారు. అమృత్ 2.0లో రూ. 290 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని, నెలాఖరులోపు టెండర్లు పిలిచి రెండేళ్లలో పనులు పూర్తి చేస్తామని తెలిపారు. రాబోయే పుష్కరాల దృష్ట్యా రూ. 456 కోట్లతో రహదారులు, డ్రెయినేజీ పనులు చేపట్టనున్నామని వివరించారు.

కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, వివిధ శాఖల ద్వారా చేపట్టాల్సిన పనులపై సమగ్ర డిపిఆర్ సిద్ధం చేస్తున్నామన్నారు. ఎంఎల్ఎ ఆదిరెడ్డి శ్రీనివాస్ పుష్కరాలు దృష్ట్యా చేపట్టాల్సిన పలు అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఎంఎల్ఎ బత్తుల బలరామకృష్ణ రాజానగరం నియోజకవర్గ పరిధిలో ఘాట్ల అభివృద్ధి కోసం ప్రతిపాదనలు సమర్పించారు. ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, రాజమండ్రి తరువాత అత్యధిక సంఖ్యలో భక్తులు కొవ్వూరు పరిధిలోకి వచ్చే అవకాశముందని తెలిపారు. తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలతో పాటు రాయలసీమ ప్రాంతం నుంచి కూడా భక్తులు పుణ్యస్నానాలకు వస్తారని చెప్పారు. గత ఐదేళ్లలో ఈ ప్రాంతంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని, అందువల్ల ప్రతిపాదనలు సిద్ధం చేసి మంత్రికి అందించినట్లు పేర్కొన్నారు. రుడా ఛైర్మన్ బొడ్డు వెంకట రమణ మాట్లాడుతూ, రాజమహేంద్రవరం మరియు పరిసర నియోజకవర్గాల్లో చేపట్టవలసిన పలు అభివద్ధి పనులను 2027 పుష్కరాల దష్ట్యా మంత్రి దష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆర్ఎంసి అధికారులు రుడా అధికారులు పాల్గొన్నారు.

చెత్త సేకరణ పరిశీలన

ప్రజాశక్తి-కడియం

మండలంలోని జేగురుపాడులో నిర్వహిస్తున్న ఇంటింటా చెత్త సేకరణ, చెత్త నుంచి సంపద తయారీ కేంద్రలో పనులను డిప్యూటీ సిఇఒ రామ్‌గోపాల్ బుధవారం పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఈ చెత్త సేకరణ కార్యక్రమం అమలుపై గ్రామస్తులు, పారిశుధ్య కార్మికులను అడిగి తెలుసుకున్నారు. అలాగే చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం పనితీరును కూడా ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యాదల సతీష్‌చంద్రస్టాలిన్, ఇన్‌ఛార్జి ఎంపిడిఒ సుబ్బారావు, డిప్యూటీ ఎంపిడిఒ ఎన్.శ్రీనివాసరావు, కార్యదర్శి అయినవిల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి సాగు చేపట్టాలి

ప్రజాశక్తి - గోపాలపురం

రసాయన ఎరువులు వాడకుండా ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో మాత్రమే పంటలు పండించాలని మానవత మండల అధ్యక్షులు జొన్నలగడ్డ రాంబాబు అన్నారు. మండలంలో వాదాలకుంట గ్రామంలో మానవత స్వచ్ఛంద సంస్థ వారు రూ.4వేల విలువైన విత్తనాల ప్యాకెట్లను 150 కుటుంబాలకు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కిచెన్ గార్డెన్ లో భాగంగా ప్రతి కుటుంబం ఆకుకూరలు, కాయగూరలు ఇంటి పెరటిలో పెంచుకోవాలన్నారు. దీని వల్ల ఆరోగ్యకరమైన ఉత్పత్తులు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మానవత సభ్యులు జోగేంద్రప్రసాద్, డివిజన్ మాస్టర్ ట్రైనర్ శ్రీనివాస్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా స్వస్థ్ నారీ- సశక్త్ పరివార్ అభియాన్

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లా వ్యాప్తంగా 'స్వస్థ్ నారీ - సశక్త్ పరివార్ అభియాన్' కార్యక్రమం బుధవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరాలను నిర్వహించి మహిళలకు వైద్య సేవలు అందించారు. పోషకాహార కిట్లు అందించారు.

రాజమహేంద్రవరం రూరల్ : 'స్వస్థ్ నారీ - సశక్త్ పరివార్ అభియాన్"జిల్లా స్థాయి కార్యక్రమాన్ని బుధవారం ధవళేశ్వరం పిహెచ్‌సిలో నిర్వహించారు. ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, కలెక్టర్ కీర్తి చేకూరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ పురంధేశ్వరి మాట్లాడారు. మహిళల ఆరోగ్యం కోసం కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ అక్టోబర్ 2 వరకు జిల్లా వ్యాప్తంగా ఈ కార్య క్రమం జరుగుతుందన్నారు. జిల్లాలో 421 వైద్య శిబిరాలను నిర్వహిస్తామన్నారు. ఈ శిబిరాల ద్వారా ఎన్‌సీడి స్క్రీనింగ్, టిబి గుర్తింపు, రక్తహీనత నివారణ, సికిల్‌సెల్ స్క్రీనింగ్, గర్భిణులకు ప్రసవానంతర ఆరోగ్య పరీక్షలు, రోగ నిరోధక టీకాలు, రుతుక్రమ ఆరోగ్య అవగాహన, పోషణ ప్రోత్సాహం, రక్తదానం శిబిరాలు, పిఎంజెవై ఆయుష్మాన్ కార్డుల పంపిణీ వంటి ప్రత్యేక సేవలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి సోము వీర్రాజు, ఎంఎల్ఎ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, గర్భిణులు పాల్గొన్నారు.

చాగల్లు: ఆరోగ్యకరమైన జీవనశైలితో కేన్సర్‌ను నివారించొచ్చని చాగల్లు పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ తనూజ అన్నారు. బుధవారం స్వస్థ్ నారా సశక్త్ పరివార్ అభియాన్‌లో ఆమె పాల్గొన్నారు. మహిళలకు పలు వైద్యసేవలు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కప్పల మనశ్శాంతి, ఎఎంసి ఛైర్మన్ నాదెండ్ల, నాని, కూటమి నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉండ్రాజవరం : స్వస్థ్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం పిహెచ్‌సిలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని సర్పంచ్ మెండే వెంకటేశ్వరరావు ప్రారంభించారని వైద్యాధికారి బి.ధర్మామహేశ్వరరావు తెలిపారు. వైద్యులు మనీష్, ఆర్.ఉషాదేవి 156 మంది మహిళలకు వైద్య సేవలు అందించారాన్నరు. టిబి పేషంట్‌లకు పోషకాహార కిట్లను తాడిపర్రు సర్పంచ్ కరుటూరి నరేంద్రబాబు అందించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.



మహిళలకు పౌష్టికాహార కిట్లను అందిస్తున్న ఎంపీ పురందేశ్వరి, కలెక్టర్, డిఎంహెచ్ఒ

సీతానగరం : స్థానిక పిహెచ్‌సిలో స్వస్థ్ నారీ- సశక్త్ పరివార్ కార్యక్రమాన్నిడాక్టర్ చైతన్య ఆధ్వర్యంలో నిర్వహించారు. మహిళలకు వివిధ రకాల వైద్య పరీక్షలను నిర్వమించారు. అక్టోబర్ 2వరకూ ఈ కార్యక్రమం జరుగుతుందని డాక్టర్ చైతన్య తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.

కొవ్వూరు : మహిళల ఆరోగ్యపరమైన సమస్యలకు ఉచితంగా వైద్యం అందించడమే స్వస్థ్ నారీ - సశక్త్ పరివార్ అభియాన్ ఉద్దేశ్యమని ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు తెలిపారు. బుధవారం కొవ్వూరు పట్టణంలోని శ్రీనివాసపురం అర్బన్ హెల్త్ సెంటర్‌లో ఈ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కొవ్వూరు ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో వివిధ సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. ఇటీవల దాతల సహకారంతో ఆసుపత్రికి జనరేటర్‌ను సమకూర్చామన్నారు. రానున్న రోజుల్లో వంద పడకల ఆసుపత్రిగా మారుస్తామన్నారు. ఈ సందర్భంగా మహిళలకు పౌష్టికాహార కిట్లను అందజేశారు. మున్సిపల్ చైర్మన్ భావన రత్నకుమారి, మాజీ చైర్మన్ సూరపనేని చిన్ని, సూర్యదేవర రంజిత్ దాయన రామకష్ణ, వైద్యులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గోపాలపురం : స్వస్థ్ నారీ - సశక్త్ పరివార్ అభియాంను సద్వినియోగం చేసుకోవాలని డిసిహెచ్ఎస్ డాక్టర్ పద్మ మహిళలకు సూచించారు. బుధవారం గోపాలపురం సామాజిక ఆరోగ్య కేంద్రం వద్ద నిర్వహించిన వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. సుమారు 160 మంది మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ చైతన్యరాజు, వైద్యులు రూబీన, రాణి, హేమకుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పెరవలి : స్థానిక పిహెచ్‌సిలో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ పథకాన్ని ఎంఎల్‌సి వంకా రవీంద్రనాథ్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం కోసం కేంద్రం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజనాల ప్రసాద్, ఎంపిపి కార్చెర్ల సీతారాం ప్రసాద్, ఎంపిటిసి రాపాక ప్రమీలరాణి, నాయకులు, వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గోకవరం : మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం ఆరోగ్యంగా ఉంటుందని ఎంటేఎ జ్యోతుల నెహ్రూ కోడలు జ్యోతుల లక్ష్మీదేవి అన్నారు. బుధవారం గోకవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో నిర్వహించిన స్వస్థ్ నారీ సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మహిళలకు, చిన్నారులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. పలువురికి పౌష్టికాహారం కిట్లు అందించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి పద్మ, వైద్యులు రామలక్ష్మి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

అచ్యుతాపురంలో పశువైద్య శిబిరం

ప్రజాశక్తి-గోకవరం

మండలంలోని అచ్యుతాపురంలో బుధవారం రాష్ట్ర గోకుల్ మిషన్ పథకంలో భాగంగా జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు గర్భకోస వ్యాధి నిర్ధారణ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్, గోకవరం సొసైటీ అధ్యక్షులు గాజింగం సత్తిబాబు ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు టి.శ్రీనివాసరావు, ఎం.వెంకటేశ్వరరావు, డాక్టర్ ప్రభావతి పాల్గొన్నారు. డాక్టర్ లోకేష్, డాక్టర్ సుప్రియ, డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్ వనిత, డాక్టర్ నవీన్ వైద్య సేవలు అందించారు. రూ.20 వేలు విలువ చేసే మందులను అందజేశారు. ఈ శిబిరంలో 65 గేదెలు, 17 ఆవులకు వైద్య పరీక్షలు చేశారు. 132 దూడలకు పాముల మందు, 392 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, పశుసంవర్ధక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల అనర్థాలపై సదస్సు

ప్రజాశక్తి - సీతానగరం

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రభుత్వ మాదక ద్రవ్య నిరోధక శాఖ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల అనర్థాల, నివారణపై అవగాహనా సదస్సును బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా సిఐ పివి.సూర్యమోహన్ హాజరై మాట్లాడారు. గంజాయి, కొకైన్ వంటి మత్తు పదార్థాల వల్ల శరీరంలో కేంద్ర నాడీ వ్యవస్థ దెబ్బతింటుందన్నారు. కొన్ని విదేశీ శక్తులు భారతీయ యువతను మాదకద్రవ్యాలకు బానిసలుగా మార్చడానికి ప్రయత్నిస్తున్నాయన్నారు. మాదకద్రవ్యాలు సేవించిన వారికి విధించే శిక్షల గురించి వివరించారు. వైస్ ప్రిన్సిపాల్ కె.హరేరామకృష్ణ మాట్లాడుతూ దుర్వసనాల నుంచి యువతను కాపాడుతున్న పోలీసు శాఖ సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ సమన్వయకర్తలు షేక్ దర్గా మదనా, సుబ్బారావు, డాక్టర్ సుధామయి, అధ్యాపకులు నాగేశ్వరరావు, డాక్టర్ మాధవ్ వాణి, మీనాక్షి, అలేఖ్య, వెంకటేష్, ఫణీంద్రకుమార్, దుర్గాప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

వాహనమిత్ర దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం

ప్రజాశక్తి - గోపాలపురం

ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రూ.15 వేల ఆర్థిక సాయం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వాహనమిత్ర పథకం కోసం దరఖాస్తుల ప్రక్రియ మొదలైందని ఇన్‌ఛార్జి ఎంపిడిఒ ఆర్.సుజాత తెలిపారు. గతంలో ఈ పథకానికి అర్హులైన వారి జాబితా నేరుగా సచివాలయం సిబ్బంది లాగిన్‌కి వస్తుందని తెలిపారు. అందులో భాగంగా గోపాలపురం సచివాలయంలో ఆన్లైన్ ప్రక్రియ ప్రారంభించారు.

కొవ్వూరులో రైళ్ల హాల్ట్ కోసం ధర్నా

ప్రజాశక్తి -కొవ్వూరు

కరోనా సమయంలో నిలిపివేసిన ఎక్స్‌ప్రెస్ రైళ్ల హాల్ట్‌ను పునరుద్ధించాలని కోరుతూ కొవ్వూరు రైల్వే స్టేషన్ ఎదుట రైల్వే పరిరక్షణ సమితి సభ్యులు బుధవారం ధర్నా నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు రైళ్ల హాల్ట్‌ల పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని కోరారు. హాల్టులను పునరుద్ధించేంతవరకు తమ ఉద్యమం కొనసాగుతుందని పేర్కొన్నారు.


బయోలాజికల్ కంట్రోల్ ల్యాబ్ పరిశీలన

ప్రజాశక్తి - నిడదవోలు



పట్టణంలోని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బయోలాజికల్ కంట్రోల్ ల్యాబొరేటరీని జిల్లా వ్యవసాయాధికారి ఎస్.మాధవరావు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బయోలాజికల్ కంట్రోల్ లేబోరేటరీ ద్వారా రైతులకు జీవ నియంత్రణ కారకాలైన ట్రైకోడెర్మా విరిడి, సూడోమోనాస్ ఫ్లోరిసెన్స్ వంటి జీవశిలీంధ్ర నాశనాలను విరివిగా అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ప్రభుత్వం వ్యవసాయంలో జీవనియంత్రకాలను, జీవన ఎరువులను ప్రోత్సహిస్తుందని, కావాల్సిన రైతులు ఈ ల్యాబ్ నుంచి పొందొచ్చున్నారు. వివరాలకు వ్యవసాయాధికారులను సంప్రదించాలన్నారు. ఆయన వెంట బయోలాజికల్ కంట్రోల్ లేబోరేటరీ సహాయ వ్యవసాయ సంచాలకులు పి.చంద్రశేఖర్, కొవ్వూరు సహాయ వ్యవసాయ సంచాలకులు సిహెచ్.శ్రీనివాస్, వ్యవసాయాధికారులు ఎన్.కృష్ణకిషోర్, పి.దివ్య, బి.సుమలత, ఆర్.ప్రశాంతి, జి.సత్యనారాయణ, బి.రాజారావు, ఎ.మేరీకిరణ్ ఉన్నారు.

కార్టూ'నిజం'



యూరియా ఎక్కడుందో చెప్పండి

రైతుల మండిపాటు

ఘనంగా మంత్రి దుర్గేష్ పుట్టిన రోజు

ప్రజాశక్తి - నిడదవోలు

పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ పుట్టినరోజును బుధవారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. విజ్జేశ్వరం నుంచి నిడదవోలు వరకు జన సైనికులు భారీ ర్యాలీ నిర్వహించారు. మంత్రికి భారీ గజమాలను అలంకరించి స్వాగతం పలికారు. తొలుత శేషగిరి హాస్పిటల్‌లో డాక్టర్ తోపరాల కళ్యాణ్‌చక్రవర్తి ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని, లయన్స్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాలను ప్రారంభించారు. అనంతరం పట్టణ జెఎస్‌పి నాయకులు ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ, జెఎస్‌పి నాయకులు, కార్యకర్తలతో పాటు నియోజకవర్గంలోని పలువురు అభిమానులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. మంత్రికి శాలువాలు, పూల బొకేలతో శుభాకాంక్షలు తెలిపారు.

రాజమహేంద్రవరం రూరల్ ధవళేశ్వరం స్ఫూర్తి చారిటబుల్ ట్రస్టులో వేమగిరి జనసేన నాయకులు అల్లంపల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో మంత్రి దుర్గేష్ పుట్టిన రోజు సందర్భంగా వృద్ధులకు దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో వేమగిరి ఎఎంసి డైరెక్టర్ మూర్తి, ప్రముఖ న్యాయవాది శేఖర్, రూరల్ కాపు యూత్ ప్రెసిడెండ్ రావిపాటి మణి, జనసేన యూత్ లీడర్ పరిమి మణి తదితరులు పాల్గొన్నారు.



మంత్రి దుర్గేష్‌తో 63 కేజీల కేక్‌ను కట్ చేయించి తినిపిస్తున్న జనసేన నాయకులు

పెరవలి : నిడదవోలు లయన్స్ క్లబ్ ఆడిటోరియం నిర్వహించిన మంత్రి దుర్గేష్ పుట్టిన రోజు వేడుకల్లో అన్నవరప్పాడుకు చెందిన జనసేన గ్రామ అధ్యక్షుడు పొప్పొప్పు సూర్య నాగేశ్వరరావు సొసైటీ అధ్యక్షుడు పొప్పొప్పు వెంకట నాగేశ్వరరావు పాల్గొన్నారు. 63 కేజీల కేక్‌ను మంత్రి దుర్గష్‌తో కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పిప్పర రవికుమార్ తులా చిన్నబాబు పంతం నాగరాజు ఆకుల సుబ్బారాయుడు పొప్పొప్పు శ్రీనివాస్ పలువురు నాయకులు పాల్గొన్నారు

మహిళలకు చీరల పంపిణీ

ఉండ్రాజవరం : మంత్రి కందుల దుర్గేష్ పుట్టిన రోజును పురస్కరించుకుని ఉండ్రాజవరంలో ఆలిండియా చిరంజీవి యువత వైస్ ప్రెసిడెంట్ కటకం రామకృష్ణ ఆధ్వర్యంలో మంత్రి తనయుడు డాక్టర్ కృష్ణతేజ చేతుల మీదుగా మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కృష్ణతేజ మాట్లాడుతూ తమ అభిమాన నేత పుట్టినరోజుకు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అభిమానుల ప్రేమాభిమానాలు మరువలేనివన్నారు. ఇవి తన తండ్రిపై నిరంతరం కొనసాగాలని కోరారు. తొలుత దుర్గేష్ పుట్టినరోజు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా రామకష్ణ మాట్లాడుతూ రూ.లక్ష సొంత నిధులతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి ఇంద్ర, చిట్టాల నాగేశ్వరరావు, హనుమంతు పండు, బండారు అచ్చిబాబు, పలువురు జనసేన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరిపై కేసుల నమోదు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

ఇద్దరు వ్యక్తులు కొట్టుకున్న సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఆత్రేయపురం గ్రామానికి చెందిన వేగేశ్న వెంకట సత్య ప్రసాద్ రాజు మరియు వేగేశ్న వెంకట కృష్ణంరాజు బుధవారం రావిచెట్టు సెంటర్లో ఒకరినొకరు దుర్భాష లాడుకుని కొట్టుకున్నారు. ఒకరిపై ఒకరు స్థానిక స్టేషన్లో ఫిర్యాదులు చేసుకున్నారు. వారి ఫిర్యాదులు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎస్.రాము తెలిపారు.

దాడి ఘటనపై కేసు నమోదు

ప్రజాశక్తి - చాగల్లు

దాడి ఘటనలో నిందితునిపై కేసు నమోదు చేశామని చాగల్లు ఎస్ఐ కె.నరేంద్ర తెలిపారు. ఈ నెల 14న చాగల్లు మండలం దారవరం గ్రామానికి చెందిన గాలింకి అలేఖ్యను గ్రామానికి చెందిన గాలింకి సత్యనారాయణ అసభ్యకరంగా తిట్టాడు. దీంతో ఆమె కుమారుడు గాలింకి లోకేష్ సత్యనారాయణను ప్రశ్నించాడు. ఆగ్రహంతో సత్యనారాయణ లోకేష్‌పై కర్రతో దాడి చేశాడు. ఈ మేరకు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అలేఖ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

డ్రైవర్ వద్ద నగదు కాజేసిన నకిలీ ఎస్ఐ

ప్రజాశక్తి -కొవ్వూరు

జాతీయ రహదారిపై గోవర్ధనగిరి మెట్ట సమీపంలో సర్వీస్ రోడ్‌లో నిలిపి ఉన్న ఐసర్ వ్యాన్ డ్రైవర్ నుంచి ఓ కేటుగాడు సబ్ ఇన్‌స్పెక్టర్ వేషం వేసి రూ.2వేలు కాజేశాడు. శంషాబాద్ నుంచి రాజమండ్రికి వాషింగ్ పౌడర్ లోడుతో ఐసర్ వ్యాన్ మంగళవారం బయలుదేరింది. అర్ధరాత్రి డ్రైవర్‌కు నిద్ర రావడంతో సర్వీస్ రోడ్‌లో వ్యాన్‌ను నిలిపి నిద్రపోతున్నాడు. ఆ సమయంలో పోలీస్ యూనిఫాంలో వచ్చిన ఒక వ్యక్తి తాను ఎస్ఐని అని చెప్పి లారీ రికార్డ్ చూపించమన్నాడు. రికార్డు సరిగా లేదు రూ.5వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తన వద్ద రూ.2వేలు మాత్రమే ఉన్నాయని డ్రైవర్ చెప్పడాడు. లారీని స్టేషన్‌కు తరలించాలని దబాయించాడు. చివరకు రూ.2వేలు తీసుకుని బైకుపై ఉడాయించాడు. తెలంగాణలోని మేడ్చల్ జిల్లాకు చెందిన గాండ్ల సంతోష్ అనే లారీ డ్రైవర్ కొవ్వూరు రూరల్ పోలీస్ స్టేషన్‌లో పోలీసులను సంప్రదించాడు. జరిగిన ఉదాంతమంతా చెప్పి తాను మోసపోయినట్లు గుర్తించి ఫిర్యాదు చేశాడు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ కె.శ్రీహరి తెలిపారు.

పట్టాలు ఇచ్చారు.. స్థలాలు మరిచారు..

ప్రజాశక్తి - సామర్లకోట

పట్టణ పరిధిలోని బలుసుల పేటకు చెందిన సుమారు 120 మందికి గత ప్రభుత్వంలో ఇళ్ల పట్టాలను జారీ చేసి, ఇప్పటి వరకు ఎటువంటి ఇంటి స్థలం చూపించ లేదని 13వ వార్డు కౌన్సిలర్ నేతల హరిబాబు అన్నారు. తహశీల్దారు కొవ్వూరి చంద్రశేఖర్ రెడ్డికి ఇళ్ల స్థలాల లబ్ధిదారులతో వారి ఇబ్బందులపై వినతిపత్రం అందజేశారు. హరిబాబు మాట్లాడుతూ బలుసుల పేటకు చెందిన సుమారు 120 మంది దళిత ప్రజలకు లేఅవుట్4, లే అవుట్ 9లో ఇళ్ల స్థలాలు మంజూరైనట్టు పట్టాలు ఇచ్చారన్నారు. వారికి ఇళ్ల స్థలాలు చూపించి ఇంటిని నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

పోషకాహారంపై అవగాహన

ప్రజాశక్తి - పెద్దాపురం

మహిళలు, గర్భిణులు పౌష్టికాహారంపై అవగాహన పెంచుకోవాలని కాండ్రకోట పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ చంద్ర కిరణ్, డాక్టర్ ఉష అన్నారు. బుధవారం రాయభూపాలపట్నంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోషణ మాసోత్సవాలలో బుధవారం పౌష్టికాహారంపై అవగాహన సదస్సు, ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. అనంతరం వారు గర్భిణులకు, మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ టివి.రమణమ్మ, సర్పంచ్ అడ్డాల మరియమ్మ, చీకట్ల లక్ష్మి, నూనె రామారావు, వల్లూరి సోమనాథ్, సబ్బినీడి హరిబాబు పాల్గొన్నారు.

ఎంఎస్‌డి కళాశాలలో ఆర్గానిజమ్స్ డే

ప్రజాశక్తి-కాకినాడ

స్థానిక జగన్నాథపురంలోని ఎఎస్‌డి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం మైక్రోబయాలజీ విభాగం ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ మైక్రో ఆర్గానిజమ్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రస్తుత ప్రపంచంలో మైక్రోబయాలజీ ప్రాముఖ్యతను గుర్తు చేసుకోవడానికి మైక్రోబయాలజీ విభాగం విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించింది. ఈ కార్యక్రమానికీ ఎస్ఐఎఫ్‌టి నుంచి మత్స్య శాఖ సహాయ సంచాలకులు పి.కిరణ్ కుమార్‌ను అతిథిగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.అనంత లక్ష్మి అధ్యక్షత వహించి మాట్లాడారు. ఐక్యు ఎసి కో ఆర్డినేటర్ వసంతలక్ష్మి, జయశ్రీ, శాఖ అధ్యాపకులు కె.లలిత పాల్గొన్నారు.

శ్మశాన భూమి ఆక్రమణపై ఫిర్యాదు

ప్రజాశక్తి- తాళ్లరేవు

మండలంలోని జి.వేమవరంలో సర్వే నెంబర్ 73లో ఎకరం 15 సెంట్ల శ్మశానం భూమిని కొందరు ఆక్రమిస్తున్నారని, చేస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన అనుకూలి బాబూరావు, అనుకూలి శ్రీనివాసరావు బుధవారం డిప్యూటీ తహశీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. గ్రామానికి సంబంధించిన శ్మశానం భూమిని కొందరు ఆక్రమించి క్రయ, విక్రయాలకు పాల్పడుతున్నారన్నారు. సుమారు 120 ఏళ్లకు పైబడి రెవెన్యూ రికార్డుల్లో శ్మశానంగా నమోదై ఉన్న భూమిని ఆక్రమిస్తున్న వ్యక్తుల నుంచి శ్మశానం భూమిని కాపాడాలని కోరారు.

జాబ్ మేళాలో 27 మందికి ఉద్యోగాలు

ప్రజాశక్తి - జగ్గంపేట

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం జాబ్ మేళాలో 27 మంది ఉద్యోగాలు సాధించినట్టు ప్రిన్సిపల్ దేవరపల్లి చెన్నారావు ఒక ప్రకటనలో తెలిపారు. దివీస్ లేబ్బరేటరీస్ లిమిటెడ్ ఫార్మా కంపనీలో ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహించారని పేర్కొన్నారు. ఈ జాబ్ మేళాలో కళాశాల పూర్వ విద్యార్థులు, తృతీయ సంవత్సర విద్యార్థులు, తదితర అభ్యర్థులు మొత్తం 52 మంది నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొన్నారు. వారిలో 27 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారని తెలిపారు.



కార్యదర్శికి వినతిపత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు

పారిశుధ్య లోపంపై సిపిఎం వినతి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

ధవళేశ్వరంలో పారిశుధ్యలోపంపై సిపిఎం నాయకులు పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కలెక్టర్ ఇలాకాలో పారిశుధ్యం క్షీణించిందన్నారు. చిన్నపాటి వర్షానికే రోడ్లపైకి మురుగునీరు చేరుతుందన్నారు. రోడ్లపై చెత్త తొలగించక పోవడంతో పరిస్థితి అధ్వాన్నంగా మారిందన్నారు. శానిటేషన్ సిబ్బంది కొరత కారణంగా పూర్తిస్థాయిలో పారిశుధ్య కార్యక్రమాలు జరగట్లేదన్నారు. సరిపడా సిబ్బందిని నియమించాలని, రోడ్లు, డ్రెయినేజీలను నిర్మించాలని డిమాండ్ చేశారు. అలాగే ఇసుక రవాణా వల్ల గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించాలని, రవాణాదారులకు తగు సూచనలు ఇవ్వాలని సిపిఎం నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి కర్రి రామకృష్ణ, గ్రామ కార్యదర్శి పడాల రామకృష్ణ, సభ్యులు ఎస్ఆర్.మోహన్, వి.పేరయ్యలింగం, బిఎస్.ప్రకాష్, సాయి ప్రసాద్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఊనగట్ల విద్యార్థులు

ప్రజాశక్తి - చాగల్లు

మండలంలోని ఊనగట్ల జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఎంపికయ్యారని హెచ్ఎం ఎన్.రమణ తెలిపారు. అండర్-14 బాలురు విభాగంలో బొల్లా సూర్యవెంకటసందీప్, అండర్-17 బాలురు విభాగంలో నల్లాకుల యశోధర ఈ ఘనత సాధించారన్నారు. కోచింగ్ ఇచ్చిన వ్యాయామోపాధ్యులు కొయ్య గంగాధరరావు అభినందించారు. విద్యార్తులను పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు నందిగం శ్రీనివాసరావు, సొసైటీ అధ్యక్షులు బొల్లిన శివనాగేంద్ర, ఎస్ఎంసి చైర్మన్ కామన శివ, ఉపాధ్యాయులు, సిబ్బంది, గ్రామపెద్దలు అభినందించారు.

రోడ్డు నిర్మాణ పనులను నిలిపేయాలి

ప్రజాశక్తి - సీతానగరం

రాజమహేంద్రవరం నుంచి సీతానగరం రహదారి విస్తరణ పనుల వల్ల తమ జీరాయితీ భూమిలో అక్రమంగా రోడ్డు వేస్తున్నారని, వెంటనే పనులను నిలిపివేయాలని రఘుదేవపురం గ్రామానికి చెందిన కందుల హరిశ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఎన్‌టిఆర్ విగ్రహం సమీపంలో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనుల వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. అక్రమంగా రోడ్డు విస్తరణ చేస్తున్నారన్నారు. రఘుదేవపురంలోని తన సర్వే నంబర్ 57లో ఉన్న 150 గజాల స్థలంలో రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయి. దీనికి సంబంధించి ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా, తమ అనుమతి లేకుండా పోలీసులు బలగాలను వినియోగించి అక్రమంగా రోడ్డు నిర్మాణం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. రోడ్డు నిర్మాణానికి తమ భూమిని తీసుకోవడంపై తాము అభ్యంతరం చెప్పినా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. అధికారులు స్పందించకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానని తెలిపారు.

స్వచ్ఛతాహి సేవా ప్రారంభం

ప్రజాశక్తి - నిడదవోలు

స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాన్ని బుధవారం చైర్ పర్సన్ భూపతి ఆదినారాయణ ప్రారంభించారు. అనంతరం నిడదవోలు పురపాలక సంఘ కార్యాలయం నుంచి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. పురపాలక సంఘ కార్యాలయం వద్ద మానవహారంగా ఏర్పడి క్లీన్ సిటీ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు గోపిరెడ్డి శ్రీనివాసు, ఉసురుమర్తి జాన్‌బాబు, మున్సిపల్ కమిషనర్ టిఎల్‌పిఎస్ఎస్.కృష్ణవేణి, మున్సిపల్ సిబ్బంది, వార్డు సచివాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి కరాటే జట్టుకు నిడదవోలు విద్యార్థులు

ప్రజాశక్తి - నిడదవోలు

జిల్లా స్థాయి అండర్ -14, అండర్-17 కరాటె జట్టుకు నిడదవోలు విద్యార్థులు ఎంపికయ్యారు. ఏలూరు జిల్లాలోని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్- 14 , అండర్ - 17 స్థాయి పోటీల్లో నిడదవోలు చెందిన ఎంవిఎస్.జోషిత, ఎం.మేఘన, కె.గాయత్రి, షేక్ సనా ప్రతిభకనబర్చి జిల్లా జట్టుకు ఎంపికయ్యారని కరాటే మాస్టర్ ముదునూరి రామ్మూర్తి రాజు తెలిపారు. వీరందరూ త్వరలో రాష్ట్రస్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొంటారన్నారు .

వైద్య కళాశాలలను ప్రభుత్వమే నడపాలి

ప్రజాశక్తి - నిడదవోలు

రాష్ట్రంలో మెడికల్ కళాశాలలను ప్రభుత్వమే నడపాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జువ్వల రాంబాబు డిమాండ్ చేశారు. కొత్తగా రాష్ట్రానికి మంజూరైన గవర్నమెంట్ మెడికల్ కాలేజీలను పిపిపి కిందకు తీసుకొస్తూ కూటమి ప్రభుత్వం చేసిన నిర్ణయంతో పేద, మధ్యతరగతి విద్యార్థులు వైద్య విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు.

కుక్కల దాడిలో మహిళకు గాయాలు

ప్రజాశక్తి - బిక్కవోలు

కొమరిపాలెం గ్రామంలో వీధి కుక్కల దాడిలో ఒక మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. బాధితురాలు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన వాసిరెడ్డి సత్యవతి (60) తన ఇంటి నుంచి బంధువులకు ఇంటికి వెళ్తుంది. దారిలో వీధి కుక్కలు ఆమె దాడి చేశాయి. ఈ దాడిలో ఆమె తీవ్రంగా గాయపడింది. స్థానికులు, బంధువులు ఆమెను వెంటనే అనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.గ్రామంలో కుక్కల బెడద నుంచి కాపాడాలని, ఈ మేరకు వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు.


కాపవరం సొసైటీకి చేరుకున్న యూరియా

ప్రజాశక్తి - కొవ్వూరు

కాపవరం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘానికి బుధవారం 20 టన్నుల యూరియా చేరిందని సొసైటీ అధ్యక్షుడు సుంకర సత్తిబాబు తెలిపారు. ప్రస్తుతం సొసైటీలో మొత్తం 28 టన్నుల యూరియా రైతులకు అందుబాటులో ఉన్నట్లు ఆయన తెలిపారు. అవసరమైన రైతులు యూరియా పొందొచ్చని తెలిపారు. ఎరువుల కొరత లేకుండా చూస్తున్నామని తెలిపారు.

ఎంపిడిఓగా వెంకట సూర్యనారాయణ

ప్రజాశక్తి - పెద్దాపురం



ఎంఎల్ఎ చినరాజప్పను కలిసిన ఎంపిడిఓ

పెద్దాపురం ఎంపిడిఓగా బుధవారం కె.వెంకట సూర్యనారాయణ ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఏలేశ్వరం ఇన్‌చార్జి ఎంపిడిఓగా విధులు నిర్వహించిన సూర్యనారాయణ ఉద్యోగోన్నతిపై పెద్దాపురం వచ్చారు. డిప్యూటీ ఎంపిడిఓ శేఖర్ రెడ్డి, కార్యాలయ ఎఓ ఎం.సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది, పంచాయితీల కార్యదర్శులు, సచివాలయాల సిబ్బంది ఆయనను కలిసి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్పను మర్యాదపూర్వకంగా కలిశారు.

కడియపులంకలో సామూహిక సీమంతాలు


ప్రజాశక్తి-కడియం



హిందుస్థాన్ యూనిలివర్ లిమిటెడ్ వారి సామాజిక బాధ్యతలో భాగంగా చేపట్టిన ప్రభాత పోషకాహారం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న అమెరికన్ ఇండియా ఫౌండేషన్ వారిచే మండలం లోని కడియపులంకలో జాతీయ పోషకాహార మహోత్సవాలను బుధవారం నిర్వహించారు. మార్గాని శేషయ్య సావిత్రమ్మ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 27 మందికి సామూహిక సీమంతాలు నిర్వహించారు. గర్భిణులకు పోషకాహార కిట్లు అందించారు. ఈ సందర్భంగా ప్రభాత పోషకాహార కార్యక్రమం కో ఆర్డినేట్ వి.దీపిక మాట్లాడారు. జిల్లాలోని కడియం, రాజమహేంద్ర వరం రూరల్, కొవ్వూరు, సీతానగరం మండలాల్లో గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలకు పోష కాహారంపై అవగాహన పెంచుతున్నామన్నారు. ఐసిడిఎస్ వారి సమన్వ యంతో వివిధ కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూస్థాన్ యూనిలివర్ లిమిటెడ్ హెచ్ఆర్ మేనేజర్ షాలిని సురేన్, హెచ్ఆర్ ఎగ్జిక్యూటివ్ రాధాకృష్ణ, సర్పంచ్ మారిశెట్టి పద్మావతి, ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్, ఎపిఐఐసి డైరెక్టర్ మార్గాని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పెట్రోల్ బంక్‌ను ప్రారంభించిన ఎంఎల్ఎ మద్దిపాటి

ప్రజాశక్తి-నల్లజర్ల



పెట్రోల్ బంకును ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ వెంకట్రాజు

నల్లజర్ల ప్రకాశరావుపాలెం రహదారి చెంతన నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్ఎస్ ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకులను ఎంఎల్ఎ మద్దిపాటి వెంకట్రాజు, ఎఎంసి చైర్మన్ యుద్దనపూడి బ్రహ్మారాజు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ ఎలాంటి మోసాలకు పాల్పడకుండా కల్తీ లేని నాణ్యమైన చమురును ప్రజలకు అందించాలని యాజమాన్యానికి సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు తాతిన సత్యనారాయణ, నల్లజర్ల మాజీ సర్పంచ్ యలమాటి శ్రీనివాస్, రావుపాలెం సర్పంచ్ జాన్‌విక్టర్‌బాబు, నాయకులు ఆలపాటి రామకృష్ణ, అచ్యుత సత్యనారాయణ. హజ్ కమిటీ సభ్యులు షేక్ మీరా సాహెబ్. నల్లజర్ల సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ రావూరి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



ప్రమాణ స్వీకారం చేసిన పాలకవర్గంతో నాయకులు

మిర్తిపాడు సొసైటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - సీతానగరం

మిర్తిపాడు వెంకటరామ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపి సంఘం పాలక వర్గ ప్రమాణ స్వీకారం బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణచౌదరి, ఎంఎల్ఎ సతీమణి బత్తుల వెంకటలక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. చైర్మన్‌గా పోతిరెడ్డి సుబ్బారావు, సభ్యులుగా కిలాడి ఎర్రయ్య, వాకలపూడి గోపాలకృష్ణ ప్రమాణ స్వీకారం చేశారు. పాలకవర్గం సభ్యులకు బొడ్డు వెంకటరమణ చౌదరి, బత్తుల వెంకట లక్ష్మీ అభినందనలు తెలియజేసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా రుడా చైర్మన్ వెంకటరమణచౌదరి మాట్లాడుతూ సహకార సంఘం ద్వారా రైతులకు, స్థానిక ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బంగారు సత్యవతి, ఉప సర్పంచ్ వాకలపూడి రామకృష్ణ, టిడిపి బూత్ ఇన్‌ఛార్జి యాళ్ల రవికుమార్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న అధికారి

వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ

ప్రజాశక్తి - సామర్లకోట

వెనకబడిన విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని డివిజన్ ఉప విద్యా శాఖధికారి కెవివి.సత్యనారాయణ ఆదేశించారు. సామర్లకోట సిబిఎం ప్రాథమిక పాఠశాలను సత్యనారాయణ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థుల ఎకడమిక్ అంశాలను పరిశీలించారు. ఆగస్టులో ఫార్మేటివ్, అసెస్మెంట్ పరీక్ష సంబంధించిన పరీక్ష పేపర్లను ఆయన పరిశీలించారు. పాఠశాల హెచ్ఎం సుగుణమణికి పలు సూచనలు చేశారు. పాఠశాలలోని అందరు విద్యార్థులు చదివేలా, రాసేలా తయారు చేయవలసిన బాధ్యత ఉపాధ్యాయులదేనన్నారుపాయన వెంట ఎంఇఒ వై.శివరామకృష్ణయ్య హెచ్ఎంలు మూర్తి, సుగుణమణి ఉపాధ్యాయులు ఉన్నారు.



బాధితులకు చెక్కులను అందజేస్తున్న ఎంఎల్ఎ కొండబాబు

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి-కాకినాడ

వైద్య చికిత్స నిమిత్తం సిఎం సహాయ నిధి నుంచి మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను బుధవారం జగన్నాథపురం క్యాంపు కార్యాలయంలో ఎంఎల్ఎ వనమాడి కొండబాబు అందజేశారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వైద్య రంగానికి అధిక ప్రాధాన్యతిస్తూ పాలన సాగిస్తోందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 15 నెలల కాలంలోనే కాకినాడ అర్బన్ నియోజకవర్గం నందు పలు దఫాలుగా సుమారు రూ.5 కోట్ల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందించినట్టు తెలిపారు. గదుల సాయిబాబా, ఎస్‌కె.రహీమ్, చింతలపూడి రవి, పిర్ల లక్ష్మీ ప్రసన్న, పొంగా బుజ్జి, ముత్యాల రాణి, పాలిక నాని, అమలకంటి బలరాం, నీలకాయల సన్నీ కిరణ్, రెడ్నం సత్తిబాబు, దంగేటి సతీష్, బొల్లోజు ఉమ, కోలా ఎల్లారావు, విస్సంశెట్టి బాబ్జి, కాళ్ల సత్తిబాబు, చౌదరి, పి.కుమార్ పాల్గొన్నారు.

ఘనంగా పోషణ మాసోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి - సామర్లకోట

ఐసిడిఎస్ ప్రాజెక్టు వరిధిలో 239 అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ మాసం కార్యక్రమాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈరోజు నుండి అక్టోబరు 16 వరకు జరిగే కార్యక్రమాల్లో భాగంగా సిడిపిఒ జి.ఉష ఆధ్వర్యంలో సామర్లకోట ప్రభుత్వాసుపత్రిలో పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చిన రాజప్ప, కుడా చైర్మన్ తుమ్మలరామ స్వామి సమక్షంలో ప్రతిజ్ఞతో ఈ కార్యక్రమాలు ప్రారంభించారు. అనంతరం పట్టణంలోని దుర్గగుడి, కొత్తూరు, సంగీతరావుపేట, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో సూపర్‌వైజర్లు ఎస్.ఉమాదేవి, ఎఎన్ఎం శ్రీదేవి, అంగన్‌వాడీ కార్యకర్తలు రాజేశ్వరి, రత్నకుమారి, సత్యవతి, నాగ రత్నకుమారి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ పంతం నానాజీ

రైతుల విషయంలో ఇబ్బందులు పెట్టవద్దు

ప్రజాశక్తి -కరప

రైతుల విషయాల్లో ప్రతిపక్షాలు ఇబ్బందులు పెట్టవద్దని ఎంఎల్ఎ పంతం నానాజీ సూచించారు. బుధవారం ఎపిపి పెంకే శ్రీలక్ష్మి సత్తిబాబు అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేంలో ఆయన మాట్లాడారు. కరప మండలంలోని యూరియా కొరత లేదని, ముంపునకు గురికాకుండా పంట పొలాలు తడి ఆరకుండా అందరి సహకారంతో చేశామని ఎంఎల్ఎ తెలిపారు. ఎంపిపి పెంకే శ్రీలక్ష్మి మూడు నెలల కాలంలో ప్రభుత్వం చేపట్టిన ప్రగతిని, చేపట్టబోయే పనులను వివరించారు. పిహెచ్‌సి హెచ్ఎస్ టివి.రమణారావు, ఎఇ సత్య, హౌసింగ్ డిఇ నాగభూషణం వివరాలు వెల్లడించారు. డిప్యూటీ తాసిల్దార్ దుర్గాప్రసాద్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ వర్ధన్, హౌసింగ్ ఎఇ నగేష్, పంచాయతీ రాజ్ జెఇ శైలజ, ఎపిఎం దేవి, సొసైటీ అధ్యక్షుడు దూడల నారాయుడు, సైనవరపు భవానీ శంకర్ పాల్గొన్నారు.

వైసిపిని బలోపేతం చేయాలి

ప్రజాశక్తి-రౌతులపూడి

గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు వైసిపిని బలోపాతం చేయాలని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబు కోరారు. బుధవారం మండలంలోని దిగువాసివాడ, గంగవరంలో సమావేశాలు నిర్వహించారు. మాజీ ఎంఎల్‌సి అంగూరి లక్ష్మి శివకుమారి, జెడ్‌పిటిసి గొల్లు లక్ష్మణమూర్తి, సర్పంచ్‌లు కొరుప్రోలు దేవుడు బాబు, సైపురెడ్డి వెంకటరమణ, నాయకులు వాసిరెడ్డి భాస్కర్ బాబు, గొల్లు వెంకటరమణ తదితరులు ఉన్నారు.



విద్యార్థులకు సాయం అందిస్తున్న క్లబ్ సభ్యులు

పేద విద్యార్థులకు సాయం

ప్రజాశక్తి- తాళ్లరేవు

వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఫౌండర్ కల్వకుంట్ల చంద్రసేన గుప్త జయంతి సందర్భంగా ఆర్యవైశ్య సంఘ భవనంలో తాళ్ళరేవు వాసవి క్లబ్ పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా ముగ్గురు పేద విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులు నున్న శైలజ, కుర్మదాసు ఝాన్సీ, అద్దేపల్లి లక్ష్మి, కుర్మదాసు వీరేంద్ర, పేపర్ బాయ్ వీరబాబు, పత్రికా విలేకరులు, వాసవి క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ సామా ప్రకాష్, సామా సర్వలక్ష్మి, ఇంజనీర్ కంచర్ల ప్రవీణ్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు కుర్మదాసు భారతి, సెక్రటరీ చెక్కా సువర్ణ, ట్రెజరర్ వరదా జయశ్రీ, గోకవరపు సుభాష్, అద్దేపల్లి సత్తిరాజు, నున్న దత్తు, అత్తులూరి శ్రీను, కుర్మదాసు శ్రీను, వరదా శేషయ్య, సామా భగవాన్, కంచర్ల రామోజీ పాల్గొన్నారు.